## క్లుప్తంగా

### మంత్రి సురేష్ ప్రత్యేక పూజలు



మర్రిపూడి: ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి సురేష్

**సింగరాయకొండ (మర్రిపూడి):** సింగరాయకొండ మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి మందిర్‌లో బుధవారం రాత్రి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌కు ఆలయ నిర్వాహకులు కొల్లూరి సత్యన్నారాయణ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రజలందరికీ తాను అందుబాటులో ఉంటానని ప్రజాసంక్షేమమే తన ధ్యేయమని వివరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 'పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం' రేపు

**సింగరాయకొండ (మర్రిపూడి):** సింగరాయకొండ మండలంలోని శానంపూడిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవి కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

### వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేద్దాం

**వెలిగండ్ల:** వైఎస్సార్ సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని పి.రాళ్లపల్లి, పందువ గ్రామాల్లో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీలు, వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం పర్యటించారు. గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలిశారు. కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్‌ను అత్యధిక మెజారీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, యెలికె రమణయ్య, గంజిరవీంద్ర,యెలికెనారాయణలు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



టంగుటూరులో ట్రాఫిక్‌ని పరిశీలిస్తున్న ఎస్సై నాగేశ్వరరావు

**టంగుటూరు:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్సై నాగేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక బొమ్మల సెంటర్లో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గురువారం ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఎస్సై నాగేశ్వరరావు ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవరకు, తోపుడు బండ్ల వాళ్ళకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### రైతులు అధికారుల సూచనలు పాటించాలి



గాయం వారిపల్లిలో నిమ్మతోటలు పరిశీలిస్తున్న ఉద్యానవన శాకాధికారి అంజలిబయి

**హనుమంతునిపాడు:** ఉద్యానవన పంటల రైతులు తెగుళ్ల నివారణకు మందులు వాడే ముందు అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని కనిగిరి డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి అంజలి అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లి, గాయంవారిపల్లిలో నిమ్మ తోటలు, దానిమ్మ, తోటలు, తైవాన్ జామ తోటలు గురువారం పరిశీలించారు. తెగుళ్లకు క్రిమి సంహారిక మందులు వాడే ముందు అధికారుల సలహాలు సూచలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీల పై అవగాహన కల్పించారు. వ్యవసాయ సహాయకులు కొండలు, సాయి ఉన్నారు.

### నేడు వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం

**ఉలవపాడు:** మండల కేంద్రమైన ఉలవపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం జరుగుతుందని వైద్యశాల సూపరింటెండెంట్ ఐశ్వర్య తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఈ సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర రెడ్డి హాజరవుతారని తెలిపారు.

# ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



రైతు భరోసా కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

● ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి

**ఉలవపాడు:** చాగల్లులో నూతనంగా నిర్మించిన పలు భవనాలను కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి గురువారం ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయ భవనం, వెల్‌నెస్ సెంటర్, జగనన్న లేఅవుట్ లోని వాటర్ ట్యాంకులను ప్రారంభించారు. అనంతరం కార్యాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు వాటిని అంకితం చేశారు. అలాగే వాటర్ ట్యాంకు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కుళాయి ద్వారా నీటిని వదలి మహిళల బిందెల ద్వారా నీటిని అందించారు. అన్ని భవనాల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రవిబాబు, ఎంపీడీఓ విజయకుమారి, ఈఓపీఆర్డీ చెంచమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, సర్పంచ్ లతా చంద్రశేఖర్, ఎంపీడీఓ యాకసిరి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ కోటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ రసూల్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురుగుట్ల వరమ్మకు ఘన నివాళి



టంగుటూరులో వరమ్మకు నివాళులర్పిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

**టంగుటూరు:** అసిస్టెంట్ కమిషనర్, ఆదాయ పన్ను శాఖ అధికారి కురుగుంట్ల సిల్వెన్‌రాజు మాతృమూర్తి వరమ్మ బుధవారం మృతి చెందారు. గురువారం ఉదయం రాష్ట్ర పురపాలక, పటణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సిల్వెన్‌రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వరమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. జిల్లా గొర్రెల పెంపకందారుల నాయకులు బొట్ల రామారావు, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, నాయకులు బీనీడి ఉదయకుమార్, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, తుల్లిబిల్లి ఆశోక్, చక్కా రాజేశ్వరరావు, తేళ్ళ డేవిడ్, కొణిజేడు ఎంపీటీసీ బుర్రా అంకరాజు, తొట్టెంపూడి సురేష్, డి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జపన్య

**పీసీపల్లి:** వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అత్యాల జపన్య ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. మండల సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఎంపీటీలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో ట్యాంకుల ద్వారా సాగర్ వాటర్ పంపిణీ చేయడం లేదని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకరాగా ఎంపీపీ జపన్య మాట్లాడుతూ కాంట్రాక్టర్లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలవలపాడుకు పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే పంచాయతీ కార్యదర్శిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తహసీల్దార్ పద్మావతి మాట్లాడుతూ త్వరలో 8614 ఎకరాల అసైన్డ్ భూమి పట్టా భూమిగా మారబోతుందని తెలిపారు. ఇకపై ఆ భూములను క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్లు జరుపుకునేందుకు అవకాశముందన్నారు. విద్యుత్ ఏఈ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ఉచిత విద్యుత్ కనెక్షన్‌ల కోసం దరఖాస్తుచేసుకున్న 90 మంది రైతులకు అందించామన్నారు. ఏపీఎం సత్యానందం మాట్లాడుతూ మండలంలో ఆసరా పథకం కింద 544 గ్రూపులలోని 5906 మంది సభ్యులు రుణాలు అందజేశామన్నారు. అలాగే త్వరలో ఆర్‌డబ్ల్యూఎస్, ఎస్‌హెచ్‌జీ, సమాఖ్య సంఘాల సమన్వయంతో రాబోవు వేసవిలో దాహార్తిని తీర్చేందుకు 13 పంచాయతీలలో ఇంటింటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రాత్రిళ్లు అక్రమంగా కర్ర, తెల్లరాయిని తరలిస్తున్నా అటవీ శాఖ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈఓపీఆర్‌డీ మల్లీశ్వరి మాట్లాడుతూ 14 ఆర్థిక సంఘం నిధుల కింద మండలంలోని 18 పంచాయతీలకు రూ. 84.80 లక్షలు మంజూరయ్యాయని, వీటిని పంచాయతీల అభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, విద్యుత్ ఏఈ లక్ష్మీప్రసన్న, పశువైద్యాధికారి డాక్టర్ పేరయ్య, ఎంఈఓ సంజీవ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మోహన్‌రావు, ఏఓ వెంకటస్వామి, వైద్యాధికారిణి యశశ్విత, ఈఓపీఆర్‌డీ మల్లీశ్వరి, ఏఈఎం సత్యానందం, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మానవత సంస్థ అధ్యక్ష, కన్వీనర్లు

**పామూరు:** ఆపదలో ఉన్న ఉటుంబానికి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆర్థిక సాయంతో ఆదుకుంది. తిమ్మారెడ్డిపల్లె గ్రామానికి చెందిన షేక్.సుబాని అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మానవత స్వచ్ఛంద సేవాసంస్థ వారికి ఆర్థికసాయం చేసేందుకు చొరవ చూపారు. ఈ సందర్భంగా గురువారం మృతుని కుటుంబసభ్యులకు మానవత సంస్థ అధ్యక్షుడు పోలక తిరుపతిరెడ్డి, సంస్థ కన్వీనర్ వెండిదండి వెంకటేశ్వరరెడ్డి విరాళాల ద్వారా రు.27,500 సేకరించి మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. బాషామొహిద్దీన్, కాకు నాగేశ్వరరావు, మాల్యాచలం, మితికాల నారాయణ, హుస్సేన్, చాంద్‌బాషా, మున్నెళ్లి తిరుపతిరెడ్డి, వెంకటసుబ్బయ్య సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్ల స్థలాలే లక్ష్యం



రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి రూరల్:** నవరత్నాల పథకాల్లో భాగంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందజేసినట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 1వ సచివాలయంలో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను గురువారం చైర్మన్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పేదలందరికీ సొంతిల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్థలం లేని వారికి ఇంటి స్థలం అందచేసి జగనన్న లే అవుట్‌లో కాలనీలు కట్టి ఇస్తామన్నారు. లబ్ధిదారుని పేరుపై ఇంటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి వారికి సర్వహక్కులు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ద్వారా బ్యాంకుల్లో రుణాలు పొందవచ్చని చెప్పారు. కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, సచివాలయ అడ్మిన్ అశోక్, వీఆర్వో నాగరాజు, బ్రహ్మారెడ్డి, రామాంజనేయులు, సచివాలయ కన్వీనర్ జానీ పాల్గొన్నారు.

### 11 మద్యం సీసాలు స్వాధీనం




స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో ఎస్సై నాగేశ్వరరావు

**టంగుటూరు:** ఆలకూరపాడు గ్రామానికి చెందిన గోగుల మోహనరావు అక్రమంగా మద్యం అమ్ముతుండగా పలు రకాల 180 ఎంఎల్ 11 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని ఎస్సై నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మద్యం అమ్మకాలు నిర్వహిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

### వైవీ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు



వైవీ సుబ్బారెడ్డికి బొకే అందజేస్తున్న మైనారిటీ సెల్ నాయకుడు బుజ్జి

**సీఎస్‌పురం(పామూరు):** రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వైవీ సుబ్బారెడ్డిని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్.బజాజ్‌బుజ్జి బుధవారం అమరావతిలో కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### వైభవంగా శోభాయాత్ర



మర్రిపూడి: శోభాయాత్రలో ప్రజలు

**సింగరాయకొండ (మర్రిపూడి):** సింగరాయకొండ మండలంలోని పాతసింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న స్వామి వారి ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా గురువారం పాతసింగరాయకొండ ఎస్సీ కాలనీలో శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో స్వామివారికి హారతులు ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. రాత్రి అయ్యప్ప నగర్‌లో స్వామివారి కళ్యాణోత్సవం జరిగింది. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పాముర్తి మాధవరావు, ఈఓ పి. కృష్ణవేణి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఆక్రమ లేఅవుట్లు వేస్తే కఠిన చర్యలు



అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

**సింగరాయకొండ (మర్రిపూడి):** సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని 109 సర్వే నంబరులో సుమారు 7 ఎకరాల్లో వేసిన అక్రమ లేఅవుట్‌కు అనుమతులు లేవంటూ ఉడా జీపీఓ అంకయ్య ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్‌లు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉడా అధికారులు సుబ్బారెడ్డి, హిమబిందు, ఈఓ రామారావు పాల్గొన్నారు.

### బాలకోటయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**ఉలవపాడు:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన సీనియర్ నాయకులు కొణిదల బాలకోటయ్య (75) కుటుంబానికి అండగా ఉంటామని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి గురువారం తెలియచేశారు. ఆయన అనారోగ్యంతో బుధవారం రాత్రి స్వగ్రామమైన కరేడు పంచాయతీలోని ఉప్పరపాలెంలో మృతి చెందారు. వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### నేడు ముత్యాలపాడులో ఆరోగ్య సురక్ష

**లింగసముద్రం:** మండలంలోని ముత్యాలపాడు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తారని ఎంపీడీఓ శేషుబాబు తెలిపారు. ఆరోగ్య సురక్షలో నలుగు డాక్టర్లతో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తామని చెప్పారు. సచివాలయ పరిధిలోని ముత్యాలపాడు, ముత్తంవారిపాలెం గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం**

**జరుగుమల్లి:** మండల పరిధిలోని వావిలేటిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష- 2 వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె. జలజాక్షి తెలిపారు. ప్రత్యేక వైద్యులు సేవలందిస్తారని, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**పీసీపల్లి:** మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ సంజీవ్, శ్రీనివాసాచారి తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మార్చి 1వ తేదీ నుంచి 31వ తేదీ లోగా దరకాస్తు చేసుకోవాలన్నారు. 5వ తరగతి ప్రవేశాలకు ఏప్రిల్ 27న, జూనియర్ ఇంటర్‌కు ఏప్రిల్ 13న పరీక్షలు జరుగుతాయన్నారు.

# ఇళ్ల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి



అమ్మవారిపాలెంలో రేషన్ బియ్యం సరఫరాను పరిశీలిస్తున్న తహసీల్దార్

**గుడ్లూరు:** సచివాలయాల్లో జగనన్న కాలనీకి సంబంధించిన గృహాల రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. అమ్మవారి పాలెం సచివాలయంలో ఇళ్ల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. బ్రహ్మయ్య మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో 836 మంది లబ్ధిదారులు ఉండగా ఇప్పటి వరకు 736 మందికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన వారు కూడా వారి వారి గ్రామ సచివాలయలకు వెళ్లి తమకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో రేషన్ బియ్యం సరఫరా కార్యక్రమాన్ని పరిశీలించారు.

**జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి**

**వెలిగండ్ల:** జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని కనిగిరి ఆర్డీఓ పి.జాన్‌ఇర్విన్ అన్నారు. వెలిగండ్ల, మొగళ్లూరు గ్రామాల్లో ఆర్డీఓ పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జాన్‌ఇర్విన్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్‌పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటి వరకు మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో 260 రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ చిలకల నాగార్జునరెడ్డి ఆర్డీఓకు వివరించారు.

# ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలి



పాలేటిపాడులో పొగాకు తోటలను పరిశీలిస్తున్న బోర్డు అధికారులు

**జరుగుమల్లి:** పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు రైతులకు సూచించారు. టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 2023–24 పంట కాలానికి పొగాకు సాగులో ఆదర్శ గ్రామంగా ఎంపికైన పాలేటిపాడు గ్రామంలో పొగాకు సాగులో అవలంబించాల్సిన ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు గురువారం క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. నాణ్యమైన నారు ఎంపిక చేసుకోవాలని, పచ్చిరొట్ట ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. ట్రే నర్సరీలో పెంచిన నారు వాడాలని సూచించారు. పొగాకు పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే రెలుపు చేయాలని రైతులకు సూచించారు. రసాయనిక పురుగు మందులకు బదులు జీవ సంబంధిత పురుగు మందులు వాడాలని సూచించారు. పొగాకు క్యూరింగ్ సమయంలో తగిన సంఖ్యలో మాత్రమే పొగాకు కర్రలను బ్యారన్‌లో ఎక్కించాలని రైతులకు తెలిపారు. క్యూరింగ్ చేసే సమయంలో బ్యారన్‌లో క్యూరో మీటర్ అమర్చడం ద్వారా ఉష్ణోగ్రతలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పొగాకు రంగు కాపాడుకోవచ్చునని తెలిపారు. టార్పాలిన పట్టలను వాడటం వలన క్షేత్ర స్థాయిలో పొగాకేతర అన్యపదార్థాలు కలవకుండా నివారించవచ్చని తెలిపారు. కోల్డు స్టోరేజ్‌లో పొగాకు బేళ్ళు నిలువ పెట్టుకోదలచిన వారు ముందుగా బోర్డు అనుమతి తీసుకోవాలని వేలం నిర్వహణాధికారి ఏ. శ్రీనివాసరావు రైతులకు తెలిపారు. 2023–24 సంవత్సరానికి బోర్డులో రిజిస్ట్రేషను చేయించుకోలేని వారు ఈ నెల 28 వ తేదీ వరకు గడువు వుందని వేలం నిర్వహణాధికారి తెలిపారు. సీనియర్ గ్రేడింగ్ అధికారి జి. సిద్ధిరాజు ఐటీసీ శాస్త్రవేత్త డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఐటీసీ ప్రతినిధి జి. వెంకట్రావు, పీఎస్ ఎస్ ప్రతినిధి ఏ. రామాంజనేయులు జీపీఐ ప్రతినిధి. యు. శ్రీనివాసరావు, పాలేటిపాడు, తూమాడు, సాధువారిపాలెం, కె.ఉప్పలపాడు గ్రామాల రైతులు, పొగాకు బోర్డు క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# పొగాకు క్షేత్ర ప్రదర్శన



మహదేవపురంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు

**కందుకూరు రూరల్:** స్థానిక ఒకటో పొగాకు వేలం కేంద్రం పరిధిలోని మహదేవపురం గ్రామంలో గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వేలం నిర్వాహణాధికారి చైన్ రామ్ మీనా మాట్లాడుతూ ఈ ఏడాది పంట కాలానికి గ్రామ రైతు అయిన గుళ్ల కోటేశ్వరరావు ఫీల్డ్‌లో సిరి, ఎఫ్‌సీఆర్–15 వంగడాలలో వ్యత్యాసం గమనించడానికి ట్రయల్ ప్లాట్‌గా తీసుకున్నామన్నారు. ప్రపంచంలో పొగాకు ఉత్పత్తిపై రోజు రోజుకూ ఆంక్షలు పెరుగుతున్న నేపథ్యంలో పొగాకు పంటను నమ్ముకున్న రైతు సోదరుల ఉనికి, అభ్యున్నతికి పాటించాల్సిన మార్గదర్శకాలు వివరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జి.ఉపేంద్ర, ఐటీసీ మేనేజర్ వెంకట్రావు, సీటీఆర్ఐ ప్రతినిధి అలి, జీపీఐ మేనేజర్ యు.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత నిర్వహణకు సహకరించాలి



బొట్లగూడూరులో స్థానికులతో మాట్లాడుతున్న సీఐ రామానాయక్

**పామూరు:** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని సీఐ ఎం రామానాయక్ అన్నారు. మండలంలోని బొట్లగూడూరు, మోపాడు, కంబాలదిన్నె గ్రామాల్లో గురువారం సాయంత్రం సీఐ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా సీఐ ఆయా గ్రామాల్లో గతంలో జరిగిన ఎన్నికలు జరిగిన తీరు, ఇతర విషయాలపై క్షేత్రస్థాయిలో గ్రామస్తులు, ఓటర్లతో చర్చించారు. ఎక్కడైనా పోలింగ్ సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరిగాయా, పోలింగ్ ప్రశాంతంగా జరిగిందా అని అక్కడి వారితో చర్చించారు. అదేవిధంగా పోలింగ్‌బూత్‌లలో వసతులు, విద్యుత్, భద్రతాపరమైన అంశాలకు సంబంధించి బూత్‌ల వద్ద స్థానికులతో చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఎక్కడైనా, ఎవరైనా ఎన్నికల సమయంలో అక్రమాలకు పాల్పడినా, శాంతి భద్రతలకు భంగం కలిగేలా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# విద్యార్థినులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న కళాశాల అధినేత ఏలూరి సుబ్బారావు, నరేన్ చౌదరి

**కనిగిరి రూరల్:** వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రక్రీడల్లో ఖోఖో బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయిలో కనిగిరి ఎంఎస్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఖోఖో జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఎస్ఎంఎం డిగ్రీ విద్యార్థినులు విన్నర్‌షీల్డ్‌తో పాటు, రూ.5లక్షల నగదు బహుమతి పొందారు. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులను గురువారం జీసీఅండ్‌వైపీఎన్( ఎంఎస్ఎం) డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఏలూరి సుబ్బారావు అభినందించారు. ఈ సందర్భంగా ఏలూరి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఖోఖో క్రీడల్లో ప్రతిభ చాటి కనిగిరికే వన్నె తెచ్చారని కొనియడారు. డైరెక్టర్ ఏలూరి నరేన్ చౌదరి, ప్రిన్సిపల్ వి. రాజవర్ధన్, కోచ్‌లు కాశీ విశ్వనాథరెడ్డి, శివారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.